




EVENING EDITION

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4PM

www.suryaa.com

గురువారం

26-02-2026

పేజీలు: 02




ఆయేషా మీరా అస్థికలను తల్లిదండ్రులకు

## అప్పగించనున్న సీబీఐ

రెండు దశాబ్దాలుగా సంచలనం రేపుతున్న ఆయేషా మీరా హత్య కేసులో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. రీ-పోస్టుమార్టం నిమిత్తం సీబీఐ అధికారులు సేకరించిన ఆమె శరీర అవశేషాలను శుక్రవారం తల్లిదండ్రులకు అప్పగించనున్నారు. విజయవాడ సీబీఐ కోర్టు ఆదేశాల మేరకు తెనాలిలోని ఖబర్‌స్తాన్‌లో అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంటలోపు అంతిమ సంస్కారాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సీబీఐ అధికారులు గుంటూరు ఎస్పీని ఆదేశించారు. మరోవైపు, 19 ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తున్న ఆయేషా తల్లిదండ్రులకు మద్దతుగా న్యాయవాదులు, విద్యార్థి, మహిళా సంఘాలు 'చలో తెనాలి' కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. విజయవాడ నుంచి పెద్దఎత్తున తెనాలికి తరలిరానున్నారు. ఈ సందర్భంగా ఆయేషా తల్లిదండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్ బాషా మాట్లాడుతూ.. తమ కుమార్తె కేసులో సీబీఐ సహా అన్ని దర్యాప్తు సంస్థలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్ష్యాలను తారుమారు చేసిన అధికారులపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వెలిబుచ్చారు. "నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు మాకు అండగా నిలిచారు. ఇప్పుడు ఆయనే ముఖ్యమంత్రిగా మాకు న్యాయం చేస్తారని గట్టిగా నమ్ముతున్నాం" అని వారు తెలిపారు.




## దేశవ్యాప్తంగా HPV టీకా క్యాంపెయిన్.. క్యాన్సర్‌కుపై గట్టి ఔరభిదానం!

భారతదేశంలో మహిళల్లో ఎక్కువగా కనిపించే ప్రమాదకరమైన గర్భాశయ క్యాన్సర్ ను పూర్తిగా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక భారీ వ్యాక్సినేషన్ పథకాన్ని సిద్ధం చేసింది. ఈ కొత్త వ్యాక్సినేషన్ డ్రైవ్ ద్వారా 14 సంవత్సరాలు పూర్తి చేసే బాలికలకు ఉచిత HPV వ్యాక్సిన్ అందించేందుకు కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపారు. ఇందులో గర్భాశయ క్యాన్సర్ ముప్పును చిన్న వయస్సులోనే తొలగించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లైంది.ప్రారంభ దశలో ఈ పథకం ద్వారా సుమారు 1.1–1.2 కోట్ల 14 ఏళ్ల బాలికలకు వ్యాక్సిన్ అందించాలన్న లక్ష్యం ఉంది, ఇందులో ప్రత్యేకంగా Gardasil అనే HPV వ్యాక్సిన్‌ను ఒకే డోస్ రూపంలో ఇవ్వడం జరుగుతుంది. ఇది ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా పూర్తి ఉచితంగా అందించేలా చేయబడుతుంది.ఈ కార్యక్రమం మూడు దశల్లో అమలు చేయబడే అవకాశం ఉంది —— మొదటి 90 రోజులలో 14 ఏళ్లవుతున్న ప్రతి బాలికకు ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా వ్యాక్సిన్ అందిస్తారు, తరువాత U-WIN వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా కూడా రిజి.గర్భాశయ క్యాన్సర్ భారత్‌లో మహిళల్లో రెండవ అత్యధిక కేసులుగా ఉండి, ప్రతి సంవత్సరం లక్షల కొత్త కేసులు మరియు మరణాలు జరుగుతున్నప్పటికీ, HPV వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా దీని ప్రమాదాన్ని బాగా తగ్గించగలుగుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# భారత్ సెమీస్ ఆశలు

**నేడు జింబాబ్వేతో టీమిండియా**



టీ20 ప్రపంచకప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండియా సెమీ ఫైనల్ ప్రయాణం సంక్లిష్టంగా మారింది. సూపర్ 8 తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో 76 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలవ్వడంతో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని జట్టు సెమీస్ అవకాశాలను క్లిష్టతరం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఇవాళ జరిగే రెండు మ్యాచ్‌లు భారత్ భవితవ్యాన్ని నిర్దేశించనున్నాయి. అహ్మదాబాద్ వేదికగా మధ్యాహ్నం 3 గంటలకు దక్షిణాఫ్రికా-వెస్టిండీస్, చెన్నై వేదికగా రాత్రి 7 గంటలకు భారత్-జింబాబ్వే తలపడనున్నాయి. ప్రస్తుత సమీకరణాల ప్రకారం టీమిండియా సెమీస్ చేరాలంటే పలు అవకాశాలు ఉన్నాయి. వాటిలో కొన్ని జట్టు చేతిలో ఉండగా, మరికొన్ని ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడి ఉన్నాయి. ఈరోజు జరిగే మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై దక్షిణాఫ్రికా, జింబాబ్వేపై భారత్ విజయం సాధిస్తే సెమీస్ రేసు సులభమవుతుంది. అప్పుడు దక్షిణాఫ్రికా 4 పాయింట్లతో నేరుగా సెమీస్‌కు అర్హత సాధిస్తుంది. భారత్, వెస్టిండీస్ చెరో 2 పాయింట్లతో ఉంటాయి. ఈ సందర్భంలో మార్చి 1న భారత్-వెస్టిండీస్ మధ్య జరిగే మ్యాచ్ వర్చువల్ నాకౌట్‌గా మారుతుంది. ఆ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా సెమీస్‌కు చేరుకుంటుంది. నెట్ రన్ రేట్‌తో సంబంధం ఉండదు. ఒకవేళ దక్షిణాఫ్రికాపై వెస్టిండీస్, జింబాబ్వేపై భారత్ గెలిస్తే పరిస్థితి ఉత్కంఠగా మారుతుంది. అప్పుడు వెస్టిండీస్ 4 పాయింట్లతో అగ్రస్థానానికి చేరుతుంది. భారత్, దక్షిణాఫ్రికా చెరో 2 పాయింట్లతో ఉంటాయి. ఈ పరిస్థితుల్లో టీమిండియా తన చివరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. అదే సమయంలో దక్షిణాఫ్రికా తన చివరి మ్యాచ్‌లో జింబాబ్వే చేతిలో ఓడిపోవాలి లేదా స్వల్ప తేడాతో గెలవాలి. అప్పుడు నెట్ రన్ రేట్ ఆధారంగా సెమీస్ బెర్త్ ఖరారవుతుంది. ఒకవేళ టీమిండియా అనూహ్యంగా జింబాబ్వే చేతిలో ఓడిపోతే, సెమీస్ అవకాశాలు దాదాపుగా మూసుకుపోయినట్లే. అయినప్పటికీ సాంకేతికంగా ఒక చిన్న అవకాశం ఉంటుంది. అప్పుడు దక్షిణాఫ్రికా తన మిగిలిన రెండు మ్యాచ్‌లలో (వెస్టిండీస్, జింబాబ్వేపై) గెలవాలి. అలాగే భారత్ తన చివరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై అత్యంత భారీ తేడాతో విజయం సాధించాలి. అప్పుడు దక్షిణాఫ్రికా 6 పాయింట్లతో అర్హత సాధిస్తుంది. భారత్, వెస్టిండీస్, జింబాబ్వే 2 పాయింట్లతో సమంగా నిలుస్తాయి. మెరుగైన నెట్ రన్ రేట్ ఉన్న జట్టుకు అవకాశం లభిస్తుంది. ఏదేమైనా సెమీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే టీమిండియా ముందుగా జింబాబ్వేపై తప్పక గెలవాలి. ఆ తర్వాతే మిగిలిన సమీకరణాలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది.ఇదిలా ఉంటే టోర్నీలో అంతోఇంతో రాణిస్తున్న ఇషాన్ కిషన్.. అభిషేక్‌ను అనుసరిస్తూ దక్షిణాఫ్రికాతో పోరులో సున్నా చుట్టాడు. భారీ అంచనాలు పెట్టుకున్న ఆసియాకప్ హీరో తిలక్‌వర్మ బ్యాటు ఝులిపించలేకపోతున్నాడు. ముగ్గురు లెఫ్ట్‌హ్యాండర్లతో కూడిన టాప్-3 బ్యాటింగ్ ఆర్డర్ లోపాలను అంచనా వేసిన ప్రత్యర్థి జట్లు స్పిన్‌తో దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీనియర్ శాంసన్ తీసుకుంటే లెఫ్ట్‌రైట్ కాంబినేషన్‌లో దాడికి దిగవచ్చని మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నది. సుందర్ స్థానంలో అక్షర్‌పటేల్ రాక ఖరారు కాగా, ఎక్స్‌ట్రా స్పిన్నర్ రూపంలో కుల్దీప్‌యాదవ్‌ను తీసుకునే అవకాశముంది. తిలక్, రింకూ ఇద్దరిలో ఒకరిని పక్కకుపెడుతూ శాంసన్ తుది జట్టులోకి తీసుకోనున్నారు. బౌలింగ్‌లో బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్ రాణిస్తున్నా..వరుణ్ నిలకడ ప్రదర్శించలేకపోతున్నాడు. మరోవైపు జింబాబ్వే మెగాటోర్నీలో మేటి జట్లకు షాక్ ఇస్తూ సూపర్-8లోకి అడుగుపెట్టింది. లీగ్ దశలో ఆస్ట్రేలియా, శ్రీలంకను ఓడించిన జింబాబ్వే..వెస్టిండీస్‌ను దీటుగా ఎదుర్కోలేకపోయింది. ఓవైపు భారీ హిట్టర్లకు తోడు పేస్, స్పిన్నర్లతో జింబాబ్వే సమతూకంగా కనిపిస్తున్నది.



## రంజాన్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ: ఉపవాసాల స్ఫూర్తిని చాటే వ్యాసాలు

ఖమ్మం జిల్లా, ఖమ్మం పట్టణంలోని ఇంద్ర నగర్ లోని జమాఅతె ఇస్లామీ హింద్ కార్యాలయంలో ఫిబ్రవరి 25న, గీటురాయి వారపత్రిక ముద్రించిన రంజాన్ ప్రత్యేక సంచికను జమాఅతె ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, సెంట్రల్, సౌత్, నార్త్ అధ్యక్షులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైనుల్ పాషా మాట్లాడుతూ, రంజాన్ ఉపవాసాలు మనిషిలో తీసుకువచ్చే మార్పులు, ఇందులోని వ్యాసాలు స్ఫూర్తినింపుతాయని తెలిపారు. సహెరీ, ఇఫ్తార్ శుభాలు, రమజాన్ కోరే మార్పు వంటి విశేషాలు ఈ సంచికలో ఉన్నాయని పేర్కొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ఎమ్మెల్యే విజయరమణరావు ప్రజా సేవకు ఆకర్షితులై జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎలిగేడు మండలం శివపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో వారికి విజయరమణరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## కోమలి మృతి కేసు: అఖిల్ ఫోన్‌లో కీలక డేటా సేకరణ !



ప్రముఖ యూట్యూబర్ కోమలి ఆత్మహత్య కేసులో దర్యాప్తును ముమ్మరం చేసిన రాయదుర్గం పోలీసులు ఆమె ప్రియుడు అఖిల్ రెడ్డిని సుదీర్ఘంగా విచారించారు. తన కుమార్తె మరణానికి అఖిల్ వేధింపులే కారణమని కోమలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అఖిల్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు సుమారు 12 గంటల పాటు వివిధ కోణాల్లో అతడిని ప్రశ్నించారు. ఈ విచారణలో భాగంగా పోలీసులు అఖిల్‌కు సంబంధించిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అందులోని కీలక సమాచారాన్ని సేకరించారు.

### తొమ్మిదేళ్ల తర్వాత ప్రత్యేక వ్యూహాత్మక

# భాగస్వామ్యంపై చర్యలు!

ప్రధాని Narendra Modi చివరిసారిగా 2017లో Israelను సందర్శించారు, ఆ తర్వాత తొమ్మిది సంవత్సరాల తర్వాత ఆయన మళ్లీ ఈ దేశంలో అధికారిక పర్యటనకు వచ్చినారు. ఈ పర్యటనల్లో భారత్-ఇజ్రాయెల్ మధ్య బలమైన సంబంధాన్ని ప్రపంచానికి మరోసారి చాటిచెప్పారు.ఇజ్రాయెల్‌లోని పార్లమెంట్ 'నెస్సెట్' (Knesset) ను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా మోదీ రికార్డు సృష్టించారు. ఆయన పార్లమెంటులోకి ప్రవేశించినప్పుడు సభ్యులందరూ లేచి నిలబడి, పెద్ద ఉత్సాహంతో "మోదీ_ _ _ మోదీ!" అంటూ స్వాగతం పలికారు. నెస్సెట్ స్పీకర్ అమీర్ ఒహానా ఆయనకు హిందీలో "నమస్తే" పలికారు మరియు "జెరూసలేమ్‌కు స్వాగతం" అన్నారు. వారు భారత్‌ను ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న దేశంగా పేర్కొన్నారు మరియు ఇజ్రాయెల్ పరిస్థితుల్లో భారత్‌కు ఎప్పుడూ అండగా ఉన్నారని అన్నారు. పరిగణనీయంగా, ఇజ్రాయెల్ ప్రధాని Benjamin Netanyahu కూడా మోదీని "మిత్రుడు కంటే ఎక్కువ", "సోదరుడుతో సమాన" అని పేర్కొన్నారు. ఆయన "మోదీ హగ్" గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు, దీనిని హృదయపూర్వక ఆలింగనం అని అభివర్ణించారు. నెతన్యాహు భారతదేశం-ఇజ్రాయెల్ మధ్య సహకారాన్ని పెంచడానికి మోదీ ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, వాణిజ్యం, భద్రత మరియు సాంకేతిక సహకారాలు పెరిగాయని చెప్పారు.ప్రధాని మోదీ ప్రసంగంలో, ఇజ్రాయెల్ పార్లమెంటులో మాట్లాడటం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. ఆయన భారత-ఇజ్రాయెల్ బంధాన్ని ప్రాచీన నాగరికత కలిగిన రెండు దేశాల మధ్య స్నేహంగా వర్ణించారు. మోదీ హమాస్ వలన అక్టోబర్ 7న జరిగిన దాడులపై తీవ్ర సహానుభూతిని వ్యక్తం చేసి, ఉగ్రవాదానికి వ్యతిరేకత వ్యక్తం చేశారు,



"టెర్రరిజానికి ఎలాంటి కారణం స్థిరించబడదని స్పష్టంగా చెప్పారు.మోదీ భారత్ 1.4 బిలియన్ ప్రజల అభినందనలను తీసుకుని వచ్చానని తెలిపాడు మరియు ఇజ్రాయెల్ ప్రజల బాధలను పంచుకున్నట్లుగా చెప్పారు. ఇజ్రాయెల్ పౌరుల హత్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేనని కూడా ప్రత్యేకంగా పేర్కొన్నారు.

## రైల్వే టికెట్ క్లర్క్‌కి బుద్ధి చెప్పిన యువతి

సోషల్ మీడియా ఎంత పవర్‌ఫుల్‌గా పని చేస్తుందో మరోసారి రుజువైంది. ఓ సాధారణ యువతి తనకు జరిగిన అన్యాయంపై సోషల్ మీడియా వేదికగా గళమెత్తడంతో తనకు న్యాయం జరిగింది. యువతికి టికెట్ ఇవ్వకుండా మోసం చేసిన రైల్వే టికెట్ క్లర్క్ ఉద్యోగమే ఊడిపోయింది. ఈ ఘటన బీహార్‌లో జరిగింది. బీహార్‌కి చెందిన ఒక యువతి ఆనంద్ విహార్ టర్మినల్ రైల్వే స్టేషన్‌లో టికెట్ కొనడానికి కౌంటర్‌కు వెళ్లింది. టికెట్ కొనడానికి డబ్బులు ఇవ్వగా సదరు రైల్వే క్లర్క్ ఆమెకు చిల్లర డబ్బులు ఇచ్చి టికెట్ ఇవ్వలేదు. ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోకపోవడంతో ఆమె దీన్ని వీడియో రికార్డ్ చేసింది. ఆమె వీడియోలో తనకు జరిగిన మోసాన్ని, కౌంటర్‌లో క్లర్క్ చేసిన దోపిడీని స్పష్టంగా వివరించింది. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్



చేసిన వెంటనే అది వైరల్‌గా మారింది. నెటిజన్లు ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సదరు మహిళ ధైర్యాన్ని మెచ్చుకున్నారు. వీడియో బాగా వైరల్ కావడంతో రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. దీనిపై సంపూర్ణ విచారణ చేపట్టిన అధికారులు క్లర్క్‌ను సస్పెండ్ చేశారు. సామాన్య పౌరులకు జరిగే అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, న్యాయం జరిగేందుకు సోషల్ మీడియా ఎంత శక్తివంతంగా పని చేస్తుందో చెప్పడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలిచింది.

## తమన్నా కీలక వ్యాఖ్యలు

టాలీవుడ్ నటి తమన్నా 15 ఏళ్లకే సినీ రంగ ప్రవేశం చేసి 20 ఏళ్లుగా టాప్ హీరోయిన్‌గా కొనసాగుతున్నారు. నటీనటులు గ్లామర్ ఉన్నప్పుడే భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టాలని, లేదంటే కెరీర్ ముగిశాక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. తన ఆర్థిక వ్యవహారాలను తండ్రి చూసుకునేవారని, ఆయన రియల్ ఎస్టేట్, జువెలరీ వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టడం నేర్పించారని తెలిపారు. అవకాశాలున్నప్పుడే సంపాదించిన డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం తమన్నా నటిగానే కాకుండా వ్యాపారవేత్తగానూ రాణిస్తున్నారు.



# ఫ్రూట్స్‌పై ఎలుకల మందు.. ఇద్దరు చిరువ్యాపారుల అరెస్ట్

మార్కెట్‌లో కల్తీ ఆహారం పెరిగిపోతోంది. ఏం కొనాలన్నా.. ఏం తినాలన్నా భయపడాల్సి వస్తోంది. తయారు చేసే ఫుడ్ మొదలు చెట్టుకు కాసే పళ్లను కూడా కల్తీ చేసేస్తున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే ముంబైలో వెలుగులోకి వచ్చింది. నగరంలోని మలాడ్ వెస్ట్ ప్రాంతంలో ఇద్దరు వ్యాపారులు పండ్లపై ఎలుకల మందు రాసిన వీడియో బయటపడటంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. బుధవారం ఓ స్థానికుడు వీడియో ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రోడ్డు పక్కనే సదరు వ్యాపారుల దుకాణాన్ని తనిఖీ చేసిన పోలీసులు, అక్కడ "రాటోల్" అనే ఎలుకల మందును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో యెల్లో ఫాస్ఫరస్ వంటి విషపూరిత రసాయనాలు ఉంటాయని అధికారులు తెలిపారు. అనంతరం ఆ స్టాల్‌ను సీజ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు మనోజ్ సంగంలాల్ కేశర్వాణి, రాహుల్ సదన్‌లాల్ కేశర్వాణిలను అరెస్ట్ చేశారు. వీరిద్దరూ మలాడ్ వెస్ట్‌లోని రాజన్‌పాడా ప్రాంతానికి చెందినవారు. అరెస్ట్ అనంతరం బోరివలి అదనపు



చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. వైరల్ అయిన వీడియోలో ఒక వ్యాపారి అరటిపండ్లపై క్రీమ్‌లా కనిపించే పదార్థాన్ని రాస్తూ కనిపించాడు. ఇది సోషల్ మీడియాలో వేగంగా వైరల్ కావడంతో స్థానికుల్లో ఆందోళన పెరిగింది. అయితే విచారణలో రాత్రిపూట ఎలుకలు పండ్లను పాడు చేయకుండా ఉండేందుకు ఆ మందు రాసినట్లు వ్యాపారులు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. ఇలాంటి విషపూరిత పదార్థాలు పండ్లపై రాయడం వల్ల వాంతులు, కడుపునొప్పి మొదలు ప్రాణాపాయం కూడా కలగవచ్చని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు.





## ఇన్‌స్టాలో మోదీ రికార్డ్

ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో సరికొత్త మైలురాయిని అధిగమించారు. ఇన్‌స్టాగ్రామ్ ప్లాట్‌ఫామ్‌పై 100 మిలియన్ల ఫాలోవర్ల మార్కును దాటిన తొలి ప్రపంచ నాయకుడిగా, రాజకీయవేత్తగా ఆయన రికార్డు సృష్టించారు. 2014లో ఈ ప్లాట్‌ఫామ్‌లో చేరిన మోదీ, అనతి కాలంలోనే ప్రజాదరణను సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆయన ఫాలోవర్ల సంఖ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటే రెండు రెట్లు ఎక్కువగా ఉండటం విశేషం. ప్రపంచంలోని ఇతర అగ్రనేతలతో పోలిస్తే మోదీ హవా స్పష్టంగా కనిపిస్తోంది. ట్రంప్ 43.2 మిలియన్ల ఫాలోవర్లతో రెండో స్థానంలో ఉండగా, తర్వాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో (15 మిలియన్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా (14.4 మిలియన్లు), టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ (11.6 మిలియన్లు), అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ (6.4 మిలియన్లు) కొనసాగుతున్నారు. విచిత్రమేమిటంటే, ఈ ఐదుగురు ప్రపంచ నేతల మొత్తం ఫాలోవర్ల సంఖ్య కలిపినా ప్రధాని మోదీ ఒక్కరి ఫాలోవర్ల సంఖ్య కంటే తక్కువగానే ఉంది.



## లాడ్జిలో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం.. వ్యక్తి సజీవ దహనం

కడపలో దారుణ ఘటన చోటు చేసుకుంది. బుధవారం అర్ధరాత్రి ఓ లాడ్జిలో అగ్ని ప్రమాదం జరిగి ఓ వ్యక్తి సజీవ దహనమయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని రాజంపేట పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డు ఉన్న దీప్ లాడ్జిలో రాత్రి ఒంటి గంటకు షార్ట్ సర్క్యూట్ జరిగింది. క్షణాల్లోనే మంటలు లాడ్జి మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో లాడ్జిలో 39 మంది ఉన్నారు. మంటలు చూసి అందరూ భయాందోళనతో పరుగులు పెట్టారు. అయితే అప్పటికే మంటలు, దట్టమైన పొగ లాడ్జి మొత్తం కమ్ముకుంది. దీంతో కొందరు లాడ్జి ఫస్ట్ ఫ్లోర్ నుంచి నుంచి కిటికీల ద్వారా కిందికి దూకేశారు. దాదాపు అందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కానీ, ఒక వ్యక్తి లాడ్జిలో నుంచి బయటకు రాలేక మంటల్లో చిక్కుకొని సజీవ దహనమయ్యాడు. మృతుడిని రాజంపేటకు చెందిన శ్రీనివాసులు(35)గా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

## రెండో విడత 14 చెరువుల అభివృద్ధికి సన్నాహం

నగరంలో చెరువుల అభివృద్ధిని వేగం చేయాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు అధికారులను ఆదేశించారు. చెరువులలో మురుగు నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి ఎక్కడా తగ్గకుండా చూడాలన్నారు. రామచంద్రాపురంలోని గంగారం చెరువుతో పాటు.. ఈర్ల చెరువును హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హైడ్రా రెండో విడత చేపడుతున్న14 చెరువులలో ఈ రెండు చెరువులు కూడా ఉన్నాయనే విషయం విధితమే. వరద కాలువ ద్వారానే కాకుండా... నేరుగా మురుగు వివిధ ప్రాంతాల్లో చెరువులోకి ప్రవేశించడం, గుర్రపు డెక్కతో చెరువులు దుర్గంధభరితంగా మారడానికి గల కారణాలను పరిశీలించారు. చెరువుల్లోకి నేరుగా మురుగు నీరు చేరకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. మురుగు కాలువలన్నిటినీ అనుసంధానం చేసి ఎస్‌టీపీ (మురుగునీటి శుద్ధి కేంద్రం) వద్ద ట్రీట్ అయిన తర్వాతే చెరువులోకి చేరేలా ఏర్పాట్లు చేయాలన్నారు. గంగారం చెరువు 111 ఎకరాల మేర



విస్తరించి ఉంది. అలాగే ఈర్ల చెరువు 32 ఎకరాల వరకూ ఉంది. ఈ చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలు ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గవద్దని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు అధికారులను ఆదేశించారు. బఫర్ జోన్‌తో పాటు.. చెరువుల వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కూడా కాపాడాలన్నారు. పార్కులు, పిల్లల ప్లే ఏరియాలు, అన్ని వయసులవారు సేద దీరేలా సీటింగ్ ఏర్పాట్లు అన్నీ అందుబాటులోకి రావాలని సూచించారు. చెరువుచుట్టూ ఎత్తుగా పెరిగి నీడనిచ్చే చెట్లను కూడా పెంచేందుకు అవసరమైన స్థలం ఉండేలా చూడాలని సూచించారు. చెరువుల్లోకి మురుగు నీరు నేరుగా చేరకుండా ఎస్‌టీపీలు ఏర్పాటుకు, మురుగు నీరు సెడిమెంటేషన్ పాండ్ నిర్మాణానికి అవసరమైన స్థలం ఉండేలా చూసుకోవాలని సూచించారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ శ్రీ వర్లపాపయ్య గారితో పాటు పలువురు అధికారులు ఈ పర్యటనలో ఉన్నారు.



## ఫాల్కన్ గ్రూప్ మాజీ సీఓఓ వికాస్ కుమార్ అరెస్ట్

ఫాల్కన్ గ్రూప్ మాజీ సీఓఓ వికాస్ కుమార్ సఖారేను తెలంగాణ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. భారీ డిపాజిట్ మోసం కేసులో ఆయనపై చర్యలు తీసుకున్నారు. "ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్" యాప్ పేరుతో వికాస్ కుమార్ దేశవ్యాప్తంగా వేలాది మందిని మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఐడీ దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ యాప్ ద్వారా అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి సుమారు 7,056 మంది డిపాజిటర్ల నుంచి రూ.4,215 కోట్లకు పైగా వసూలు చేసినట్లు గుర్తించారు. ఇప్పటి వరకు 4,065 మంది బాధితులకు దాదాపు రూ.792 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. డిపాజిట్ల సేకరణ కోసం క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను ఉపయోగించినట్లు విచారణలో తేలింది. పెట్టుబడి పెడితే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పి ప్రజలను ఆకర్షించినట్లు సమాచారం. డిపాజిటర్లకు నకిలీ ఇన్వాయిస్ రసీదులు, ఒప్పంద పత్రాలు చూపించి నమ్మకం కల్పించి డబ్బులు తీసుకున్నారని అధికారులు ఆరోపిస్తున్నారు.ఈ కేసుకు సంబంధించి క్రైమ్ నంబర్లు 10/2025, 11/2025, 12/2025 కింద కేసులు నమోదు చేశారు. దేశవ్యాప్తంగా మరో 10 కేసులు కూడా నమోదైనట్లు సీఐడీ తెలిపింది. ఈ మోసంలో ప్రధాన నిందితుడు అమర్ దీప్ కుమార్‌తో వికాస్ కుమార్ కుమ్మక్కయ్యారని ఆరోపణలున్నాయి.







## హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం

ప్రభుత్వ స్థలంగా పేరొంటూ ప్రైవేట్ వ్యక్తులకు చెందిన స్థలానికి ఫెన్సింగ్ వేసిన హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా ఫెన్సింగ్ వేసినందునకు బాధిత పిటిషనర్లకు రూ. లక్ష జరిమానా చెల్లించాలని ఆదేశించింది. తక్షణం ఫెన్సింగ్ తొలగించాలని, లేనిపక్షంలో అది తొలగించేదాకా రోజుకు రూ.లక్ష చొప్పున పిటిషనర్లకు చెల్లించాలని ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా ఉప్పల్ మండలం మల్లాపూర్‌లో సర్వే నం.100లో బాబానగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ లేఔట్‌లోని రెండు ప్లాట్‌లకు హైడ్రా కంచె వేయడాన్ని సవాలు చేస్తూ జొన్నలగడ్డ పద్మిని మరొకరు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టి వాస్తవాల నిర్ధారణకు అడ్వకేట్ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. అడ్వకేట్ కమిషన్ విచారణ జరిపి తమ నివేదికను బుధవారం న్యాయమూర్తికి అందజేశారు. అడ్వకేట్ కమిషనర్ విచారణలో విస్తుగొలిపే అంశాలు బయటపడ్డాయి. పిటిషనర్లు, హైడ్రా వేర్వేరు లేఔట్‌లు సమర్పించారని, ఒకదానికొకటి పొంత న లేదని పేరొన్నారు. హైడ్రా సమర్పించిన లేఔట్‌లో పిటిషనర్లకు చెందిన ప్లాట్ నంబర్లు లేకపోవడంతో కంచె వేశారని పేరొన్నారు.అయితే ఈ స్థలాలకు సంబంధించిన హకులపై పిటిషనర్‌లు కింది కోర్టును ఆశ్రయించారని, ఇందులో జీహెచ్‌ఎంసీ ప్రతివాదిగా ఉన్నదని తెలిపారు. విచారణ జరిపిన కింది కోర్టు ఈ ప్లాట్‌లపై ప్రైవేట్ వ్యక్తులకు హకులున్నాయని ధ్రువీకరిస్తూ, శాశ్వత ఇంజంక్షన్ ఆర్డర్ జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ విషయం తెలిసినప్పటికీ జీహెచ్‌ఎంసీ కంచె వేయడానికి అనుమతించిందని తెలిపారు. ఈ నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి హైడ్రా తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ప్రభుత్వ స్థలాలను రక్షించవద్దని, కంచె వేయవద్దని ఎవరూ చెప్పడంలేదని, అయితే ఆధారాలను ధ్రువీకరించుకొని, బాధితుల వాదనను పరిగణనలోకి తీసుకుని చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు విరుద్ధంగా ఎవరు ఫిర్యాదు ఇచ్చినా వాస్తవాలను ధ్రువీకరించుకోకుండా ఫెన్సింగ్ వేయడం సరికాదని చెప్పారు. ఫెన్సింగ్ వేయాలంటే సంబంధిత కోర్టు, లేదంటే హైకోర్టు అనుమతి తీసుకోవాలని స్పష్టంచేశారు. ప్రైవే ట్ స్థలంలో వేసిన కంచెను తక్షణం తొలగించాలని, అంతేగాకుండా పిటిషనర్లకు రూ.లక్ష జరిమానా చెల్లించాలని ఆదేశించారు.



## అనుపమ పరమేశ్వరన్ జీవితాన్ని మార్చిన మటన్ బిర్యానీ కథ!

నటి అనుపమ పరమేశ్వరన్ తన జీవితాన్ని మలుపు తిప్పిన ఒక చేదు జ్ఞాపకాన్ని పంచుకున్నారు. 'కార్తికేయ-2' షూటింగ్ సమయంలో, ఆమె ఆడుకున్న ఒక మేకపిల్లతో చేసిన బిర్యానీని తెలియక తినడంతో, ఆమె షాక్‌కు గురైంది. ఈ సంఘటనతో ఆమె కొన్నాళ్ల పాటు శాకాహారిగా మారి, ఇటీవల మళ్లీ మాంసాహారం తినడం ప్రారంభించింది. ఈ సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.